నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అత్తాపూర్, జనవరి 26: విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

- హైదర్‌గూడ ఫీడర్ పరిధిలో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నలందనగర్, లోటస్ స్కూల్, ప్రజెంట్ పార్కు, న్యూఫ్రెండ్స్ కాలనీ
- ఏజీ కాలనీ ఫీడర్ పరిధిలో..

మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు సంజీవనీ హిల్స్, నలందనగర్, సిరిమల్లెనగర్, ఏజీ కాలనీ, జనప్రియ ఏబీసీ బ్లాక్‌లు

- వీకర్‌సెక్షన్ కాలనీ ఫీడర్ పరిధిలో..

మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కేశవనగర్ కాలనీ, కృష్ణానగర్, శివానగర్, మోర్ సూపర్‌మార్కెట్, గుమ్మకొండ కాలనీ, వీకర్‌సెక్షన్ కాలనీ, అత్తాపూర్, రాంబాగ్, షుగర్ ఎర్త్ మోర్, తేజస్వినగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో కోత విధిస్తున్నామన్నారు.

శంషాబాద్ పరిధిలో..

శంషాబాద్ రూరల్ : శంషాబాద్ మండలం నర్కూడ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యు త్‌శాఖ ఏఈ షేక్‌బాషా తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు.. నర్కూడ సబ్‌స్టేషన్ పరిధిలోని నర్కూడ, సుల్తాన్‌పల్లి, కేబిదొడ్డి,అమ్మపల్లి, కాచారం,వర్ధమాన్ కళాశాల, చౌదర్‌గూడ, నానాజీపూర్, కవ్వగూడ, రాళ్లగూడ, మల్కారం, రామంజాపూర్, బ్యూటిగ్రీన్, వెంకటాపూర్ గ్రామాల్లో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

ఎర్రగడ్డ పరిధిలో..

ఎర్రగడ్డ : పలు ఫీడర్ల పరిధిలో నిర్వహణ పనుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు బీఎస్పీ కాలనీ, సుల్తాన్‌నగర్, శంకర్‌లాల్‌నగర్, నట రాజ్‌నగర్, నేతాజీనగర్, బాపునగర్, ఎస్సార్ నగర్ మెయిన్‌రోడ్డు, టుఆర్టీ ప్రాంతాలకు.. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రామారావునగర్, స్నేహపురి కాలనీ, శ్రీనివాస కాలనీ(ఈస్ట్), టుఆర్టీ ఎస్సా నగర్ బస్టాప్ వెనుకవైపు ప్రాంతం, గాయత్రీనగర్, మాజీ ఎమ్మెల్యే జ్ఞానేశ్వర్ నివాసం పరిసరాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లుఅసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలి

- గణతంత్ర వేడుకల్లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, మాగంటి గోపీనాథ్, ప్రకాశ్‌గౌడ్

బంజారాహిల్స్/ఖైరతాబాద్/హిమాయత్‌నగర్/ ఎర్రగడ్డ/ మణికొండ/ బండ్లగూడ/ మైలార్‌దేవుపల్లి/అత్తాపూర్/జూబ్లీహిల్స్, జనవరి 26 : భారత గణతంత్ర వేడుకలు ఖైరతాబాద్ నియోజకవర్గంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, ఖైరతాబాద్, సోమాజిగూడ, హిమాయత్‌నగర్ డివిజన్ల పరిధిలోని అన్ని కాలనీలు. బస్తీలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, సంస్థల వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి బంజారాహిల్స్‌లోని తమ క్యాంపు కార్యాలయం వద్ద స్థానికులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పలు బస్తీలు, కాలనీల్లో పర్యటిస్తూ జాతీయ జెండాలు ఎగురవేశారు. జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వి.వెంకటేశ్ దుర్గాభవానీనగర్ బస్తీలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి బీజేఆర్‌నగర్ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఇందిరానగర్‌లో తెలంగాణ ఫిలిం ఫెడరేషన్ కార్యాలయం వద్ద అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి జాతీయజెండా ఎగురవేశారు.

హిమాయత్‌నగర్: నారాయణగూడ మెల్కోటే పార్కులో జాతీయజెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, పాల్గొన్న కార్పొరేటర్ జి.మహాలక్ష్మిరామన్, బీఆర్ఎస్ నాయకులు జి.రామన్‌గౌడ్,మాధవి, అనీష్, జైస్వాల్,పార్కు అధ్యక్షుడు భూషణ్‌రావు, తదితరులు

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో..

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలో వాడవాడలా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ బోరబండ డివిజన్‌లో సుడిగాలి పర్యటన జరిపి పలు చోట్ల త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. బోరబండ బస్ టెర్మినల్ చౌరస్తా, ఎస్సార్టీ నగర్, సైట్-2, స్వరాజ్‌నగర్, వీకర్‌సెక్షన్, అన్నానగర్. సైట్-3 తదితర ప్రాంతాల్లో జరిగిన గణతంత్ర వేడుకలకు ఎమ్మెల్యే వెంట భారీగా గులాబీ శ్రేణులు తరలి వచ్చారు.

మహనీయుల ఆశయాల కోసం కృషి చేయాలి : ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో..

సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్. వేణుగోపాలనాయుడు, ఆర్.రవికాంత్‌రెడ్డితో కలిసి జాతీయజెండాను ఆవిష్కరించారు. ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షురాలు వనజ, సహాయ కార్యదర్శి హరిప్రసాద్, కార్యవర్గ సభ్యుడు వి.బాపురావు పాల్గొన్నారు.

సైట్-3 కాలనీలో త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

సోమాజిగూడలో కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు వనం సంగీత శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే దానం నాగేందర్

ప్రెస్‌క్లబ్‌లో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న వేణుగోపాలనాయుడు, రవికాంత్ రెడ్డి

తెలంగాణ పోలీస్ అకాడమీలో..

శివరాంపల్లిలోని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో జాతీయజెండా ఎగురవేస్తున్న అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, పాల్గొన్న సభ్యులు

బంజారాహిల్స్‌లోని క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, చిత్రంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, తదితరులు

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

తెలంగాణ ఫిలిం ఫెడరేషన్ కార్యాలయం వద్ద జాతీయజెండా ఎగురవేస్తున్న అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

ఉదయ్‌నగర్‌లోని సెయింట్ జోసఫ్ స్కూల్‌వద్ద నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

'శ్రీరాముడు మానవులకు జీవితాన్ని నేర్పారు..'

ఖైరతాబాద్, జనవరి 26: అయోధ్య పురుషోత్తముడు శ్రీరాముడు ఒక మనిషి ఎలా ఉండాలో మానవజాతికి నేర్పిన గొప్ప ఆదర్శమూర్తి అని త్రిదండి రామానుజ చిన జీయర్‌స్వామి అన్నారు. నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజా వేదికగా, భారతమాత ఫౌండేషన్, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో భారతమాతకు మహాహారతి క్రతువు వేడుకగా సాగింది. చిన జీయరు స్వామి ముఖ్యఅతిథిగా హాజరై అనుగ్రహ భాషణం చేశారు. బీజేపీ జాతీయ నాయకులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో జాతీయజెండాకు వందనం సమర్పిస్తున్న జేటీసీ రమేశ్ – జూబ్లీహిల్స్

ఆరోగ్యశ్రీ సేవల్లో నిమ్స్ టాప్

ఖైరతాబాద్, జనవరి 26 : పేదలకు వైద్య సేవలందించడంలో నిమ్స్ అగ్రభాగాన నిలుస్తున్నది. ఆరోగ్యశ్రీ పథకంలో ప్రతి నిరుపేదకు దవాఖానలో వైద్యం అందుతున్నది. ఆసేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిమ్స్ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ మహేశ్‌బాబుకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

క్వీన్స్ అదుర్స్: శ్రీనగర్‌కాలనీలోని శ్రీ సత్య సాయి నిగమమ్‌లో శుక్రవారం క్వీన్స్, ప్రిజం పాఠశాలల వార్షికోత్సవం ఉల్లాసంగా..ఉత్సాహంగా సాగింది. చైర్మన్ రామలింగం ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.

పాఠశాలలకు చేయూత

శంషాబాద్‌రూరల్ : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం తనవంతుగా స్థానిక కౌన్సిలర్ ఆర్థిక సహా యం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పారేపల్లి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ శంషాబాద్‌లోని తొండుపల్లి ప్రభుత్వ పాఠశాలకు ప్రాథమిక, ఉన్నత పాఠశాలకు రూ. 20వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. 200 మంది విద్యార్థులకు గ్లాస్‌లు, ప్లేట్లు, ప్యాడ్లు అందజేశామని వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బక్క రత్నం, బీఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, విష్ణు, నవీన్, రాజు, విశ్వనాథం పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ చిత్రమాలిక

గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల కార్యాలయాల్లో జాతీయజెండాను ఎగురవేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయంలో జెండా ఎగరువేస్తున్న కమిషనర్ సురేందర్‌రెడ్డి, చైర్‌పర్సన్ రేఖాయాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్

యూసుఫ్‌గూడ ఫస్ట్ పోలీస్ బెటాలియన్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో కమాండెంట్ పి.మురళీకృష్ణ, అధికారులతో కలిసి పతాకావిష్కరణ చేశారు.

మణికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కమిషనర్ ఫల్గుణ్‌కుమార్, కౌన్సిలర్లు

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జాతీయజెండా ఆవిష్కరించి గీతాలాపన చేస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్, కమిషనర్ శరత్‌చంద్ర

శంషాబాద్ పట్టణంలో జాతీయజెండాను ఆవిష్కరించిన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కే చంద్రారెడ్డి, చైర్‌పర్సన్ సుష్మా తదితరులు

జవహర్‌నగర్‌లో జెండా ఎగురవేసిన కార్పొరేటర్ దేవీప్యరావు, పాల్గొన్న పారిశుద్ధ్య కార్మికులు –వెంగళరావునగర్

యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో ఎన్‌సీసీ క్యాడెట్స్, విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ప్రశంసాపత్రం

కలెక్టర్ శశాంక చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న రాజేంద్రనగర్ ఆర్డీఓ మల్లయ్య– బండ్లగూడ

మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుకు కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ పురస్కారం ప్రకటించిన సందర్భంగా ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్(ఎఫ్ఎన్‌సీసీ) అధ్యక్షుడు జి. ఆదిశేషగిరిరావు, ఉపాధ్యక్షుడు టి.రంగారావు, సెక్రటరీ ముళ్లపూడి మోహన్, జాయింట్ సెక్రటరీ వీవీఎస్ఎస్ పెద్దిరాజు, ట్రెజరర్ బి.రాజశేఖర్‌రెడ్డితోపాటు కమిటీ సభ్యులు ఎం.వెంకయ్యనాయుడును కలుసుకొని అభినందనలు తెలియజేశారు. – బంజారాహిల్స్

రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఉప కమిషనర్ రవికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. – బండ్లగూడ

యూసుఫ్‌గూడలో జాతీయజెండాకు వందనం చేస్తున్న జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇన్‌చార్జి నవీన్ యాదవ్, రెడ్‌క్రాస్ హైదరాబాద్ జిల్లా చైర్మన్ భీమ్‌రెడ్డి

రైతన్న డైరీ ఆవిష్కరణ

హిమాయత్‌నగర్,జనవరి 26: తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ముద్రించిన రైతన్న డైరీని శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్మపద్మ, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.అంజయ్యనాయక్, నాయకులు ప్రభులింగం, వెంకట్‌రెడ్డి, కనకయ్య, జంగయ్య, చంద్రయ్య, స్వరూపరాణి, సురేశ్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

రీజనరేటివ్ థెరపీతో అత్యుత్తమ ఫలితాలు

- డాక్టర్ వెంకటేశ్ మొవ్వా

బంజారాహిల్స్,జనవరి 26: ఆర్థోపెడిక్ సమస్యలతో ఇబ్బందులు పడేవారు నొప్పి నివారణ మందులు, స్టెరాయిడ్స్‌లను వాడడం కంటే రీజనరేటివ్ థెరపీ ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చని జూబ్లీహిల్స్ రోడ్ నంబర్45లోని రీజెన్ ఆర్థోస్పోర్ట్స్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ వెంకటేశ్ మొవ్వా పేర్కొన్నారు. శుక్రవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అత్యాధునిక రీజనరేటివ్ విధానం వల్ల కలిగేలాభాలను ఆయన వివరించారు. రీజనరేటివ్ థెరపీలో స్టెమ్ సెల్స్, ప్లేటలైట్స్, ప్రొటో థెరపీ ఇంజక్షన్ల ద్వారా దెబ్బతిన్న భాగాలను తిరిగి సృష్టించే అవకాశం ఉందన్నారు. ఈ విధానాల వల్ల ఇప్పటికే తాము 10వేల మందికి చికిత్సను అందించామన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రీజెన్ ఆర్థోస్పోర్ట్స్ ఎండీ డాక్టర్ వెంకటేశ్ మొవ్వా